నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 23 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8







- సమ్మక్క తల్లులకు ప్రణమిల్లిన భక్తజనం
- జన 'వనం'గా మారిన మేడారం
- సమ్మక్క తల్లి గద్దెకు చేరడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కరణ
- కోటి గొంతుకల నినాదం ఒక చోటికి చేరి
- సమ్మక్క నామస్మరణతో మారుమోగిన మేడారం

# మేడారంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్): మేడారంలో గురువారం అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. పౌర్ణమి వెలుగుల్లో భక్తులను ఆశీర్వదించేందుకు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులు మేడారం గద్దలకు వచ్చి కొలువై ఉన్నారు. సమ్మక్క రాకతో నలుగురు వనదేవతలు మేడారం మిగతా 2లో..

## నేడు మేడారానికి రానున్న
# సీఎం రేవంత్ రెడ్డి



మేడారం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్: అసియాలో అతి పెద్ద గిరిజన కుంభ మేళా మేడారం జాతరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 23వ తేది శుక్రవారం (నేడు) మేడారం జాతరకు రానున్నారు. సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. రెండేళ్ల కొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాలు జన సంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## దేశం సుభిక్షంగా ఉండాలని తల్లులకు
# మొక్కులు చెల్లించుకున్న
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
### మేడారం తల్లులను దర్శించుకున్న కిషన్ రెడ్డి



2 లో



7 లో

## వనదేవతలను దర్శించుకున్న మంత్రి పొన్నం

# మేడారంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది



మొదటి పేజీ తరువాయి..

చేరుకొని మేడారం జాతరకు పరిపూర్ణతను తీసుకొని వచ్చారు. శుక్రవారం భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూ శనివారం రాత్రి తిరిగి వన దేవతలు జనం నుండి తిరిగి వనప్రవేశం చేస్తారు. రెండు సంవత్సరాలపాటు భక్తజనకోటి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అపురూప క్షణాలను ఆస్వాదించేందుకు భక్తులు గురువారం రాత్రి ఆరాటపడ్డారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లులుగా ప్రసిద్ధికెక్కిన మేడారం జాతరలో గురువారం ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లి మేడారం గద్దె






పైకి వచ్చి చేరే అపురూప క్షణాలను వీక్షించేందుకు కోటి కనులు ఎదురుచూశాయి. ఈ సందర్భంగా జయహో సమ్మక్క నినాదాలతో జయ జయ ద్వానాలతో మేడారం పరిసర గ్రామాలను మారు మ్రోగిపోయాయి. సమ్మక్క తల్లి ఆగమనానికి ముందే మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్ పలుడు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రధాన పూజారులు సిద్ధబోయిన మునిందర్, కొక్కెర కృష్ణయ్య, చంద బాబురావు, సిద్ధబోయిన మహేష్, సిద్దబోయిన లక్ష్మణరావు పూజారులు

చిలకలగుట్ట ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుండి సమ్మక్క కొలువైన ప్రాంతంలో గుట్టమీద పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుండి మేడారం చర్చే అద్భుత సన్నివేశం వర్ణనాయితీతం. సమ్మక్క తల్లి ఆగమనానికి ముందు జిల్లా ఎస్పీ సమ్మక్క వస్తుందని నిదర్శనంగా ఏకే 47 ఆయుధంతో గాలిలో మూడు రౌండ్లు కాలుస్తూ తల్లికి స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లిని ప్రధాన పూజారి ఇతర పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో అత్యంత జాగ్రత్తగా చిలకల గట్టునుండి నేరుగా మేడారం సమ్మక్క ఆలయానికి పూజారులు తీసుకొని వస్తారు. సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుండి సమ్మక్క తల్లి కుంకుమ భరిన రూపంలో మేడారం గద్దెలపైకి వచ్చి చేరుతుంది. సమ్మక్క తల్లి గద్దెలకు చేరే ముందు సారలమ్మ, పడిగిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు చేరుకొని తిరిగి సమ్మక్క గద్దె పైకి వచ్చి చేరుతుంది. ఈ సమయంలో గద్దెల ప్రాంగణంలో విద్యుత్ సరఫరాను కొన్ని క్షణాలపాటు అధికారులు పూర్తిగా నిలిపివేస్తారు. ఈ అపురూప సుందర దృశ్యాలను వీక్షించేందుకు, మొక్కులు చెల్లించేందుకు కోట్లాదిమంది భక్తజనం ఎదురుచూపులు గురువారం ఫలించాయి. తల్లి రాకతో వరాలు పట్టేవాళ్ళు పూలకాలతో ఊగిపోవడం కనిపించింది. సమ్మక్క నడిచే దారి వెంట అందమైన ముగ్గులతో నీళ్ల ఆరబోసి స్వాగతం పలికారు. దారి పొడవున అద్భుతమైన ముగ్గులు సమ్మక్క తల్లికి స్వాగతం పలుకుతూ భక్తులు ఏర్పాటు చేశారు.







# దేశం సుభిక్షంగా ఉండాలని తల్లులకు మొక్కులు చెల్లించుకున్న

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

## మేడారం తల్లులను దర్శించుకున్న కిషన్ రెడ్డి

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకున్నానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదు నుండి హెలికాప్టర్లో మేడారం చేరుకున్న కేంద్రమంత్రికి మంత్రి సీతక్క స్వాగతం పలికారు. అనంతరం



డోలు సన్నాయిలతో మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలుకగా తల్లులకు తన ఎత్తు బంగారాన్ని తులాభారంలో కిషన్ రెడ్డి చెల్లించుకున్నారు. అనంతరం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారికి ఆశీస్సులు ఉండాలని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అమ్మవారి సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసామని, ఈ ఏడు నుంచే ప్రవేశాలు ప్రారంభిస్తామని అన్నారు. అత్యధిక సీట్లు గిరిజనులకు



అని, ఇప్పటికే జాకారం యూత్ సెంటర్లో తాత్కాలిక భవనంలో తాత్కాలిక సిబ్బంది ఏర్పాటు చేశామని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనివర్సిటీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే 337 ఎకరాల భూ సేకరణ జరిగిందని, శాశ్వత భవన నిర్మాణానికి పనులు వేగవంతం చేస్తామని అన్నారు. 900 కోట్ల నిధులతో సమ్మక్క సారలమ్మ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మేడారం జాతర కోసం మూడు కోట్ల పద్నాలుగు లక్షల రూపాయలు కేంద్రం సహాయం చేసిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలాంటి పార్టీ దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.


# వనమంతా జనం!


# మేడారం జాతర



మేడారం నుండి ములుగు సూర్య ప్రతినిధి అంకం వినయ్ కుమార్, భూపాలపల్లి సూర్య ప్రతినిధి నాగపురి శ్రీనివాస్ గౌడ్, సూర్య స్టాఫ్ ఫోటోగ్రాఫర్ దండుగుల అశోక్ కుమార్





# అపురూప ఘట్టం ఆవిష్కారానికి ముందు

# వనం పండుగ నిర్వహించిన పూజారులు


మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): తెలంగాణ కుంభమేళా మేడారం జాతరలో కీలక ఘట్టం గురువారం ఆవిష్కృతం అయింది. గురువారం గద్దె పైకి సమ్మక్క తల్లి వచ్చే ముందు పూజారులు, ప్రజలు, అధికారులు ఆదివాసి సంప్రదాయం ప్రకారం అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేశారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దె పైకి రాకకు ముందు ఆదివాసి సంప్రదాయం ప్రకారం అడవి నుంచి వనం (వెదురు కర్రలు) లను సమ్మక్క పూజారులు గద్దపైకి తీసుకోవచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తంతును వనం పండుగగా ఆదివాసి పూజలు కొలుస్తారు. వనం పండుగ నిర్వహణ సమయంలో ఆదివాసి పూజారులు ప్రత్యేక కొమ్ము వాయిద్యాలతో ఆరంభం నుండి కొమ్ము బూరలను ఉద్దుతూ వనాన్ని తీసుకొస్తుంటే గ్రామస్తులు, భక్తులు, మేడారం ప్రజలు నీరాజనాలు పలుకుతూ మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. గ్రామదేవతలకు బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి గద్దె వద్దకు వనం ను పూజారులు తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రము నుండి ఫిబ్రవరి 24 వరకు సమ్మక్క, సారలమ్ తల్లుల లతోపాటు పడిగిద్దరాజు, గోవిందరాజులు మేడారం మహా జాతరలో కొలువై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు

ఆడబిడ్డలతో నీళ్లు ఆరబోత


సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు









# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

### అమ్మవారి గద్దెల పరిసరాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో బుధవారం రాత్రి నుండి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. సారలమ్మ దేవత గద్దెకు వచ్చిన సందర్భంగా అమ్మ వారికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా పోలీసు యంత్రాంగం, దేవదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసి గద్దెల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి హెడ్ హెల్మెట్లు సమకూర్చారు. గద్దెల వద్ద భక్తులు సమర్పించే బంగారాన్ని వెంట వెంటనే తరలిస్తూ అమ్మవారి గద్దెలను శానిటేషన్ సిబ్బందిచే శుభ్రపరుస్తూన్నారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో గద్దెల ప్రాంగణంలో సింగరేణి రెస్క్యూ టీం, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, దేవాదాయశాఖ, శానిటేషన్ సిబ్బంది, మూడు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తూన్నారు. మేడారం జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య వాచ్ టవర్ పై నుండి, అమ్మ వారి గద్దెల వద్ద భక్తుల రద్దీని గమనిస్తూ వైర్లెస్ సెట్ల ద్వారా సంబంధిత సెక్టార్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా జాతరలో నిరంతరం గమనిస్తూ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, వెంట ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్, అధికారులు ఉన్నారు.



# మేడారం మహా జాతరలో బ్యాటరీ కారు సేవలు

### దివ్యాంగులు, వృద్ధుల కోసం బ్యాటరీ కారు వినియోగం

### బ్యాటరీ కారు పని తీరు పరిశీలించిన జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ కమిషనర్

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరలో వృద్దులకు, దివ్యాంగులకు బ్యాటరీ కారు సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొని వచ్చింది. గురువారం జాతర ప్రాంగణంలో ఉన్న బ్యాటరీ కారు పని తీరును దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ట్రయల్ రన్ ద్వారా పరిశీలించారు. నడవలేని సీనియర్ సిటిజన్లను, దివ్యాంగులను, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం వరకు తీసుకువెళ్లి తిరిగి తీసుకువచ్చేందుకు బ్యాటరీ కార్లను వినియోగించనున్నారు.





### జంపన్న వాగు కు వెళ్లే రహదారిలో

# ట్రాఫిక్ జామ్

### ఇబ్బందులు పడ్డ భక్తులు

### రహదారి వెంట ప్రైవేటు వాహనాలు రావడంతో ట్రాఫిక్ కు అంతరాయం

మేడారం సూర్య బృందం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: బస్టాండ్ నుండి నేరుగా జంపన్న వాగుకు రెడ్డిగూడెం మీదుగా వెళ్లే రహదారిపై గురువారం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ రహదారి వెంట ప్రైవేట్ వాహనాలు ఎదురెదురుగా రావడంతో బస్టాండ్ నుండి జంపన్న వాగు కు వెళ్లే భక్తులు వాగు నుండి బస్టాండ్ కు వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అరగంటకు పైగా భక్తులు రోడ్డుపైనే నిలబడాల్సి వచ్చింది రోడ్డుకు అడ్డంగా వాహనాలు ఉండడంతో భక్తులు ఎటువైపు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే పోలీసులు స్పందించి ప్రైవేట్ వాహనాలను పంపించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# సింగరేణి రెస్క్యూ టీం ఆధ్వర్యంలో మేడారం జాతరలో అత్యవసర సేవలు



మేడారం సూర్య బృందం, 22 (మేజర్ న్యూస్): తెలంగాణ కుంభ మేళా అయినటువంటి మేడారం మహా జాతరకు లక్షలాదిగా భక్తులు వారి మొక్కులు తీర్చుకోవడానికి దేశ నలు మూలల నుండి భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో భక్తులు కిక్కిరిసిపోయారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. క్యూలైన్లలో, గద్దెల ప్రాంగణంలో అస్వస్థతకు గురైన భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 39 మందితో కూడిన సింగరేణి రెస్క్యూ సిబ్బంది ద్వారా భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. అస్వస్థత కు గురైన, గాయాల పాలైన భక్తులకు ఆక్సిజన్ రిస్టర్కర్, కేర్ వెంట్ ల ద్వారా అత్యవసర వైద్యం అందించి స్థానిక ఆసుపత్రికి తరలి స్తున్నారు. వీరి సేవలను భక్తులు అభినందిస్తున్నారు. జాతర ప్రారంభం నుండి ఇప్పటివరకు దాదాపు120 మంది భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించారనీ సింగరేణి రెస్క్యూ సిబ్బంది తెలిపారు.



# పోలీసులు బిజెపి నాయకుల మధ్య వాగ్వివాదం

### ఇరు వర్గాల మధ్య తోపులాట

### వాహనాలను నిలిపివేసిన ఓఎస్డి సాయి మనోహర్

### అరగంట పాటు నిలిచిపోయిన ట్రాఫిక్

మేడారం సూర్య బృందం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: విఐపి,వి విఐపి చెక్ పోస్ట్ వద్ద బిజెపి నాయకులు పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మేడారం వస్తున్న సందర్భంగా బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు భారీ కాన్వాయ్ తో చెక్ పోస్ట్ వద్దకు రాగానే బిజెపి నాయకుల వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని వాహనాలను పక్కకు పెట్టాలని అక్కడ విధుల్లో ఉన్న ఓఎస్డి టి సాయి మనోహర్ చెప్పినప్పటికీ బీజేపీ నాయకులు వినకపోవడం తో ములుగు జిల్లా బిజెపి అధ్యక్షుడిని నేటి వేయడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు బిజెపి నాయకుల వాహనాలను పక్కకు పెట్టారు. ఉన్నతాధికారుల అనుమతి ఉంటేనే పంపుతామని చెప్పడంతో బిజెపి నాయకులు పోలీసులను నిలదీశారు. కేంద్రమంత్రి పర్యటన కోసం వస్తున్న



తమను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో చెక్ పోస్ట్ వద్ద సుమారు అరగంట పాటు ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ఉన్నతాధికారుల అనుమతితో వాహనాలను లోపలికి పంపించారు.





## మేడారం తల్లులకు మొక్కులు సమర్పించిన మాజీ కలెక్టర్



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): ఉమ్మడి జిల్లా కలెక్టర్‌గా తనదైన ముద్ర వేసి మేడారం జాతరతో ప్రత్యేకమైన అనుబంధాన్ని పొందిన మాజీ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి దంపతులు గురువారం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం చేరుకున్న ప్రభాకర్ రెడ్డి దంపతులు తులాభారంలో బంగారాన్ని తల్లులకు సమర్పించారు. మేడారం జంపన్న వాగు పై రికార్డ్ స్థాయిలో జంట వంతెనలను అతి తక్కువ కాలంలో పూర్తిచేసి తనదైన శైలిని గుర్తుండిపోయేలా ప్రభాకర్ రెడ్డి కృషి చేశారు. మేడారం పూజారులతో విడదీయలేని అనుబంధం మాజీ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ది. కాగా గురువారం మేడారం చేరుకున్న ప్రభాకర్ రెడ్డి కి దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికి తల్లుల దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గతంలో తాను పనిచేసినప్పుడు అనుభవాలను ప్రభాకర్ రెడ్డి స్థానిక అధికారులతో పంచుకున్నారు

## పకడ్బందీగా కొనసాగుతున్న

# మేడారం మహా జాతర నిర్వహణ

**అవసరమైన వారికి తగిన వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు**

**మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో**

**తప్పిపోయిన వ్యక్తుల కోసం ప్రత్యేక శిభిరం**

**4 వేల సిబ్బందితో పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ**

**ఐఏఎస్ అధికారులతో సమక్క సారలమ్మ జాతరను**

**నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం**



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. సమ్మక్క సారలమ్మ జాతరను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ సంచాలకులు ఆర్వి కర్ణన్, కార్మిక శాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, రంగారెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, హనుమకొండ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగింది. మేడారం జాతరలో వైద్య శాఖ ద్వారా అందిస్తున్న సేవలను నోడల్ అధికారులు ఆర్వి కర్ణన్, కృష్ణ ఆదిత్య గురువారం స్వయంగా పరిశీలించి భక్తులకు అవసరమైన వైద్య సహాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలక్కుండా మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించాలని నోడల్ అధికారులు వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తాడ్వాయి సెక్టార్ అధికారి స్వర్ణలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ ఇప్పటివరకు నమోదైన 798 తప్పిపోయిన కేసులలో 796 కేసులను పరిష్కరించి తప్పిపోయిన వ్యక్తులను కుటుంబ సభ్యులతో చేర్చడం జరిగింది. మేడారం మహా జాతర సందర్భంగా 4000 మంది సిబ్బందితో పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది. అమ్మవారి గద్దెల వద్ద 80 మంది శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధును కొనసాగించాలి

**దళిత జన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక**

**అధ్యక్షుడు గబ్బేట బాబు**



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధును కొనసాగించాలని దళిత జన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బేట బాబు అన్నారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం నియోజకవర్గానికి 1100 యూనిట్లు దళిత బంధు కేటాయిస్తే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించకుండా జాప్యం చేయడమేంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధును కొనసాగించినట్లుగానే దళిత బంధును కూడా కొనసాగించి అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి 20 లక్షల రూపాయలు కేటాయించి దళిత అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించడంతో పాటుగా దళితులు ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసుకోవడం కోసం ఉచితంగా భూమి అందించి ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా కోటి రూపాయల లోన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మేడారం జాతర భక్తులకు ఉచిత మాస్కుల పంపిణీ

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): మహా జాతరకు వచ్చే భక్తులకు దుమ్ము ధూళి వల్ల రోగాలు వ్యాపించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా ఉచిత మాస్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టి జాతర లోని భక్తులకు రోడ్లపై ఉచితంగా మాస్కులు పంపిణీ చేస్తున్నారు. మేడారం జాతరకు ఇప్పటి వరకు ఉచితంగా 15 లక్షల మాస్కులను తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా జాతర మెడికల్ క్యాంపులకు అందించారు. రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క జాతర ఏర్పాట్ల సమీక్ష సందర్భంలో హెల్త్ సెక్రెటరీ, క్రిస్టియాన, టిఎస్ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. కర్నన్ సమక్షంలో జాతరలో పాల్గొంటున్న పారిశుధ్య సిబ్బందితో పాటు పోలీస్ శాఖ వివిధ శాఖల సిబ్బందికి ప్రజల సౌకర్యార్థం మాస్కులను ఎక్కువ మొత్తంలో సమకూర్చుకోవాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఎండిఆర్వి కర్నన్, టిఎస్ఎంఎస్ఐడి అధికారులను అప్రమత్తం చేసారు. ఈ మేరకు పలువురు ఫార్మస్యూటికల్ మ్యానుఫాక్చర్లు స్వచ్ఛందంగా టిఎస్ఎంఎస్ఐడిసికి విరాళంగా



15లక్షల మాస్కులను సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా జాతర వినియోగం కోసం అందిస్తున్నారు.

# బొడ్రాయి తల్లికి ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని బొడ్రాయి వద్ద జరుగుతున్న వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ బొడ్రాయి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే 1,00,000 ఒక లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. అనంతరం





ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఈనెల 24,25 తేదీల్లో బొడ్రాయి మొదటి వార్షికోత్సలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతి రావు, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఘనపురపు అంజయ్య, మాలె నాగేశ్వర్ రావు, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, పోతురాజు రాజు, బొడ్డుపెల్లి ఉపేంద్రం, జంగాల సదాశివుడు, తునగర్ శేఖర్, ఆకుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టెంట్ సామాగ్రి వితరణ



నర్సంపేట : మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణం లోని మార్కండేయ కాలనీలో జరిగే ప్రతీ కార్యక్రమాలకు ఉచితం టెంట్ హౌస్ సామాగ్రిని వినియోగించుకోవడం కోసం గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గోక వినోద్ ఆధ్వర్యంలో గోక లీలావతి జ్ఞాపకార్థం మార్కండేయ కాలనీ వాసులకు ట్రస్ట్ అధ్యక్షులు గోక రామ స్వామి బుధవారం టెంట్ సామాన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా గోక రామస్వామి మాట్లాడుతూ గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలు చేస్తుందని అందులో భాగంగా పద్మశాలి కులస్తులకు అండగా ఉండడం సంతోషంగా ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నే సుభాష్, ఉపాధ్యక్షులు ఆడపు కొమ్మాలు, ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, అడ్డగట్ల రవి, గొల్లపల్లి మల్లేశం, పర్ష శ్రీధర్, కొంగ రాజు, శ్రీనివాస్ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# వనదేవతల దర్శనానికి విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): వనదేవతలయిన శ్రీ సమ్మక్క సారాలమ్మ అమ్మవార్లను దర్శించుకునేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి, పర్యాటక శాఖ మంత్రి గురువారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మేడారం మహజాతర కు చేరుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఓఎస్డి అశోక్ కుమార్ లు పూల బొకేలు అందించి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.













# వనదేవతలను దర్శించుకున్న మంత్రి పొన్నం




భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (సూర్య మేజర్ న్యూస్): వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి, హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్. గురువారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన గిరిజన దేవతలైన సమ్మక్క సారక్కలను మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ గ్రామాలలో వెలిసిన సమ్మక్క సారక్కలను మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. కొత్తకొండ సమ్మక్క సారక్క చైర్మన్ పూదరి రవీందర్ ,గౌరవ అధ్యక్షులు కంకల సమ్మయ్య ,ముల్కనూర్ సమ్మక్క చైర్మన్ మాడుగుల వీరస్వామి, ఎర్రబెల్లి చైర్మన్ కాలేరు చిన్నబాబు, స్థానిక ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్ ,పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి, అంచూరి సదానందం, ఎర్రం శెట్టి ఉపేందర్,అనంతుల సత్యనారాయణ,కొాగోొడ సమ్మయ్య, సమ్మక్క సారక్క కమిటీ సభ్యులు కొత్తకొండ మాజీ ఉపసర్పంచ్ సిద్ద మల్ల కృష్ణ ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధమల్ల వెంకటేష్ ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కర కొండ రాజు, గోదల సంపత్ ,సిద్ధమల్ల టీచర్ రమేష్,,దూడల కనకయ్య, సిద్ధమల్ల రాజమౌళి, వీరయ్య, సట్ల శ్రీనివాస్, కంకల సురేష్, కొండ్ర రాజమౌళి, సిద్ధమల్ల మొండయ్య , లక్ష్మణ్ నాయక్, గుర్రాల భాస్కర్ రెడ్డి, బొక్కల గోపాల్ రెడ్డి,వణేష్,ఎండి యూసఫ్, సుభాష్ , నక్క సునీల్ ,నక్క వేణు,మల్లేష్ , పూదరి రాము , జోడుముంతల వేణు,సిద్దమల్ల అశోక్ ,ఎర్రోజుసుభాష్, మాడిశెట్టి శ్రీధర్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కోయ పూజారులు, జాతర కమిటీ సభ్యులు మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొదురుపాక శ్రీనివాస్, కాసగొని లలిత వెంకన్న, కమిటీ సభ్యులు , ఒగ్గు కళాకారుల నాట్యాలతో, డప్పు చప్పుల మధ్య అమ్మవార్లను తీసుకువచ్చారు.గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క రాకతో భక్తుల కోలాహలం

ఆత్మకూర్ ఫిబ్రవరి 22,(సూర్య న్యూస్): కోరిన వారికి కొంగు బంగారమై అగ్రంపాడులో వెంచేసియున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల నుండి భక్తులు ఎదురుచూస్తున్న గురువారం సమ్మక్క రాకతో భక్తుల కోలాహలంతో నిండైన జాతరకు నిలయమైంది. అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర. గురువారం తల్లి సమ్మక్క గద్దెపై ప్రతిష్టకగానే శివశక్తుల పూనకాలు, భక్తుల తలనీలాలు, భక్తుల మొక్కులు ఎత్తు బంగారాలు కొబ్బరికాయలు, అమ్మవార్లకు సమర్పించుకుంటూ కన్నుల పండుగ దర్శించుకుని చల్లగా చూడు తల్లి మల్లచ్చే జాతరకు మళ్లీ పిల్లలతో వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని తెలుపుతున్నారు.





మేడారం జాతరకు తరలివస్తున్న

భక్తులకు స్వాగతం

సుస్వాగతం



ఇలా త్రిపాఠి (ఐఏఎస్)
కలెక్టర్ ములుగు జిల్లా

డాక్టర్ అల్లెం అప్పయ్య
డీఎంహెచ్‌వో ములుగు జిల్లా

■ జాతరకు వచ్చే వారికి మెరుగైన సేవలు ■ తాత్కాలిక ఆపరేషన్ థియేటర్ ■ నిరంతరం అందుబాటులో అత్యవసర వాహనాలు



# అగ్రంపాడు జాతరలో పోలీస్ భారీ బందోబస్తు


## కమాండ్ కంట్రోల్ పరిశీలించిన డిసిపి రవీందర్




ఆత్మకూర్ :ఫిబ్రవరి 22 ,(సూర్య న్యూస్): మినీ మేడారంగా వెలుగొందుతున్న అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ తెలిపారు. గురువారం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను డిసిపి పరిశీలించారు. జాతరలో 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా, భద్రతా దృష్ట్యా ప్రతి చెక్ పోస్ట్ వద్ద పోలీస్ గెస్ట్ ఏర్పాటు చేశామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డేగ కళ్ళతో పహారా కాస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ జాతరలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సిఐలు ఆర్ సంతోష్, రవికుమార్ ఎస్ఐలు, రాజేష్ రెడ్డి, ప్రసాద్, పోలీస్ సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నారు.











మేడారం జాతరకు తరలివస్తున్న

భక్తులకు స్వాగతం

సుస్వాగతం

పైడాకుల అశోక్,
జిల్లా కాంగ్రెస్ పార్టీ
అధ్యక్షుడు, ములుగు

రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ నీటి
సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి
దనసరి సీతక్క